| గలతీయులకు వ్రాసిన పత్రిక 2 వ అధ్యాయము | | Galatians 2 |
|---|---|---|
| ఆటుపిమ్మట పదునాలుగు సంవత్సరములైన తరువాత నేను తీతును వెంటబెట్టుకొని బర్నబాతోకూడ యెరూషలేమునకు తిరిగి వెళ్లితిని. | 1 | Then fourteen years after I went up again to Jerusalem wit` with me also. And I went up by revelation, |
| దేవదర్శన ప్రకారమే వెళ్లితిని. మరియు నా ప్రయాస వ్యర్థమవునేమో లేక వ్యర్థమైపోయినదేమో అని నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్తను వారికిని ప్రత్యేకముగా ఎన్నికైన వారికిని విశదపరచితిని. | 2 | and commu-nicated unto them that gospel which I preach among the Gentiles, but privately to them whichwere of reputation, lest by any means I should run, or had run, in vain. |
| అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతపెట్టబడలేదు. | 3 | But neither Titus, who was with me, being a Greek, was compelled to be circumcised: |
| మనలను దాసులుగా చేసికొన వలెనని క్రీస్తుయేసువలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగుచూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరులవలన జరిగినది. | 4 | And that because of false brethren unawares brought in, who came in privily to spy out our liberty which we have in Christ Jesus, that they might bring us into bondage: |
| సువార్త సత్యము మీ మధ్యను నిలుచునట్లు మేము వారికి ఒక్క గడియయైనను లోబడుటకు ఒప్పుకొనలేదు. | 5 | To whom we gave place by subjection, no, not for an hour; that the truth of the gospel might continue with you. |
| ఎన్నికైన వారుగా ఎంచబడిన వారియొద్ద నేనేమియు నేర్చుకొనలేదు వారెంతటివారైనను నాకు లక్ష్యము లేదు, దేవుడు నరుని వేషము చూడడు. ఆ ఎన్నికైనవారు నాకేమియు ఉపదేశింపలేదు. | 6 | But of these who seemed to be somewhat, (whatsoever they were, it maketh no matter to me: God accepteth no man's person:) for they who seemed to be somewhat in conference added nothing to me: |
| అయితే సున్నతి పొందినవారికి బోధించుటకై సువార్త పేతురుకేలాగు అప్పగింపబడెనో, ఆలాగు సున్నతి పొందనివారికి బోధించుటకై నా కప్పగింపబడెనని వారు చూచినప్పుడు, అనగా సున్నతి పొందినవారికి | 7 | But contrariwise, when they saw that the gospel of the uncircumcision was committed unto me, as the gospel of the circumcision was unto Peter; |
| అపొస్తలుడవుటకు పేతురునకు సామర్థ్యము కలుగజేసిన వాడే అన్యజనులకు అపొస్తలుడనవుటకు నాకును సామర్థ్యము కలుగజేసెనని వారు గ్రహించినప్పుడు, | 8 | (For he that wrought effectually in Peter to the apostleship of the circumcision, the same was mighty in me toward the Gentiles:) |
| స్తంభములుగా ఎంచబడిన యాకోబు కేఫా యోహాను అను వారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, మేము అన్యజనులకును తాము సున్నతిపొందిన వారికిని అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి, తమతో పాలివార మనుటకు సూచనగా నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి. | 9 | And when James, Cephas, and John, who seemed to be pillars, perceived the grace that was given unto me, they gave to me and Barnabas the right hands of fellowship; that we should go unto the heathen, and they unto the circumcision. |
| మేము బీదలను జ్ఞాపకము చేసికొనవలెనని మాత్రమే వారు కోరిరి ఆలాగు చేయుటకు నేనును ఆసక్తి కలిగియుంటిని. | 10 | Only they would that we should remember the poor; the same which I also was forward to do. |
| అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని. | 11 | But when Peter was come to Antioch, I withstood him to the face, because he was to be blamed. |

| | | |
|---|---|---|
| ఏలయనగా యాకోబు నొద్ద నుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని, వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుకతీసి వేరైపోయెను. | 12 | For before that certain came from James, he did eat with the Gentiles: but when they were come, he withdrew and separated himself, fearing them which were of the circumcision. |
| తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసికొనిరి గనుక బర్నబా కూడ వారి వేషధారణము చేత మోసపోయెను. | 13 | And the other Jews dissembled likewise with him; insomuch that Barnabas also was carried away with their dissimulation. |
| వారు సువార్త సత్యము చొప్పున క్రమముగా నడుచుకొనక పోవుట నేను చూచినప్పుడు అందరి యెదుట కేఫాతో నేను చెప్పినదేమనగా - నీవు యూదుడువై యుండియు యూదులవలె కాక అన్యజనులవలెనే ప్రవర్తించుచుండగా, అన్యజనులు యూదులవలె ప్రవర్తింపవలెనని ఎందుకు బలవంతము చేయుచున్నావు ? | 14 | But when I saw that they walked not uprightly according to the truth of the gospel, I said unto Peter before them all, If thou, being a Jew, livest after the manner of Gentiles, and not as do the Jews, why compellest thou the Gentiles to live as do the Jews? |
| మనము జన్మమువలన యూదులమే గాని అన్యజనులలో చేరిన పాపులము కాము. | 15 | We who are Jews by nature, and not sinners of the Gentiles, |
| మనుష్యుడు యేసుక్రీస్తునందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని ఎరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తు నందు విశ్వాసముంచి యున్నాము ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా? | 16 | Knowing that a man is not justified by the works of the law, but by the faith of Jesus Christ, even we have believed in Jesus Christ, that we might be justified by the faith of Christ, and not by the works of the law: for by the works of the law shall no flesh be justified. |
| కాగా మనము క్రీస్తునందునీతిమంతులమనితీర్చబడుటకు వెదకు చుండగా మనము పాపులముగా కనబడినయెడల, ఆ పక్షమందు క్రీస్తు పాపమునకు పరిచారకుడాయెనా? | 17 | But if, while we seek to be justified by Christ, we ourselves also are found sinners, is therefore Christ the minister of sin? God forbid. |
| అట్లనరాదు. నేను పడగొట్టిన వాటిని మరల కట్టినయెడల నన్ను నేనే అపరాధినిగా కనుపరచు కొందును గదా? | 18 | For if I build again the things which I destroyed, I make myself a transgressor. |
| నేనైతే దేవుని విషయమై జీవించు నిమిత్తము ధర్మశాస్త్రమువలన ధర్మశాస్త్రము విషయమై చచ్చినవాడనైతిని. | 19 | For I through the law am dead to the law, that I might live unto God. |
| నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను. | 20 | I am crucified with Christ: nevertheless I live; yet not I, but Christ liveth in me: and the life which I now live in the flesh I live by the faith of the Son of God, who loved me, and gave himself for me. |
| నేను దేవుని కృపను నిరర్థకము చేయను నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే. | 21 | I do not frustrate the grace of God: for if righteousness come by the law, then Christ is dead in vain. |